కథ

# అమ్మాయే సన్నగా

వియోగి

''పెళ్లంటూ చేసుకొంటే సుమతి లాంటి అమ్మాయినే చేసుకోవాలి!''

ఆ మాటలకు కాఫీ తాగుతున్న సదాశివం ఉలిక్కి పడ్డాడు. కాఫీ పొలమారింది.

''నిజం! ఆమె నెవరు చేసుకుంటారోగాని అదృష్టవంతుడు!'' మళ్ళీ అన్నాడు ఆనందరావు.


ఆనందరావు కాఫీ తాగడం ముగించి బిల్లు పుచ్చుకున్నాడు.

సదాశివం అతన్ని ఆగుమని సైగ చేశాడు.

తేరుకుని అడిగాడు ''ఇందాక ఏమన్నావ్!''

''సుమతిలాంటి అమ్మాయిని చేసుకునే వాడు అదృష్టవంతుడని''

''కొంపదీసి ఆ అదృష్టం నీకు పట్టాలని కోరుకోవడం లేదుగదా!'' సదాశివం హేళనగా అన్నాడు. ''అయ్యో! నా మొహాన అంత అదృష్టమా! సుమతిని చేసుకోవాలంటే పెట్టి పుట్టాలి!'' సదాశివం హేళన అర్థం చేసుకోకుండా ఆనందరావు ఏదో లోకంలో ఉన్నట్లు మాట్లాడుతున్నాడు.



''అయిపోయింది - అంతా అయిపోయింది - క్లీన్ బౌల్డు!'' నిట్టూర్చాడు.

''ఈ ఊరికి ట్రాన్సఫరు మీద రాకపోతే సుమతి లాంటి అమ్మాయిలుంటారని ఊహించలేక పోయేవాడిని.'' చెప్పాడు ఆనందరావు.

''ఆనందరావు ! నీకేం తెల్సని సుమతిని అంతగా పొగుడుతున్నావ్! నువ్వు పొట్ట చేత్తో పట్టుకుని ఈ ఊరికి వచ్చావు మహా అయితే ఓ సంవత్సరం ఉంటావు. వచ్చి నాలుగు నెల్లు కూడ కాలేదు అప్పుడే నువ్వు సుమతి మాయలో చిక్కుకున్నట్లున్నావు! జాగ్రత్త!'' కోపంగా చెప్పాడు సదాశివం.

''మాయలో పడేటంత పసిపిల్లాడిని కాదు సదాశివం గారు!''

''అదేనయ్యా మా బాధ ! పసిపిల్లాడివి అయితే నయానో భయానో చెబితే వింటావు. వయసులో వున్నవాడివి! లోకం

పోకడ తెలియనివాడివి ! ఉడుకు రక్తం తప్పించి ఆలోచన లేనివాడిని – పైగా ఒంటరిగా అఘోరిస్తున్న వాడివి! ఎక్కడ కాలు జారుతావో అని మా బాధ!'' సదాశివం హెచ్చరిస్తూ బాధపడ్డాడు.

''నేనేం అంత పసోడ్ని కాదు – అయినా నా గురించి మీరు ఎక్కువగా బాధపడతున్నారేమోనని నా అనుమానం!'' ఆనందరావు అనుమానించాడు.

''మరి నాతమ్ముడిలాంటి వాడివి! ఇక్కడ నీకెవరూ దిక్కులేరు – ఈ ఊళ్లో నీకు కావల్సిన వాళ్ళు ఎవరూ లేరు. అభం శుభం తెలియని వాడివి. ఈ మధ్యే కొత్తగా ఉద్యోగంలో చేరావు – కాస్త జాగ్రత్తగా మసలుకోవాలి! ఈ వయసులో ఏ ఆడపిల్లను చూసినా అందంగానే కనిపిస్తుంది. వయసు ఆకర్షణ అటువంటిది!''

''సుమతి అందరిలాంటి ఆడపిల్ల కాదు సార్! చాకు – చాకు సార్! ఇక్కడ ఉండాల్సింది కాదు – ఏ హైద్రాబాద్‌లోనో – బాంబేలోనో ఉంటే చాలా పైకి వచ్చేది.'' చెప్పాడు ఆనందరావు ఆకాశంలోకి చూస్తూ.

''నిజం ! బాగా పైకి వచ్చేది!'' వ్యగ్యంగా అన్నాడు సదాశివం.

సుమతి వాళ్ళ ఆఫీసుకు ఎదురుగా ఉండే ఫాన్సీ షాపులో సేల్సుగర్లుగా పనిచేస్తుంది. చాలా అందంగా చలాకీగా ఉంటుంది. తన మాటల చమత్కారంతో వ్యాపారాన్ని బాగా అభివృద్ధి చేసింది. దానికి తోడు జిరాక్సు కూడా ఉంది. ఆ షాపులో జిరాక్సు కోసం చాలా మంది జనం వస్తూ ఉంటారు. వారందరితో మంచిగా మాట్లాడ్డం – వారిని గుర్తు పెట్టుకుని – పలకరించడం చేస్తూ ఉంటుంది. తను బీదరికం నుండి వచ్చినా అలా కన్పించకుండా జాగ్రత్త పడుతుంది.

సదాశివం వాళ్ళది పబ్లిక్కు ఆఫీసు. తరచుగా కొన్న కాగితాలు, కొన్ని రికార్డులు జిరాక్సు చేయించుకోవలసి వస్తుంది. ఫ్యాను ద్వారా ఆఫీసు ఫారములు పంపడం చేస్తూ ఉంటారు. ఒక్కొక్కప్పుడు ఆమె పర్సనల్‌గా వచ్చి యిచ్చి డబ్బులు వసూలు చేసుకుపోతూ ఉంటుంది.

ముఖ్యంగా రెండు నుండి అయిదు దాకా ఆ షాపులో బిజినెస్సు పెద్దగా జరగదు. షాపు కట్టేసెయ్యాలి. కాని సుమతి ఇల్లు చాలా దూరం. మళ్ళీ పోయి – మళ్ళీ రావాలంటే చాలా దూరం, ఖర్చు! అందుకని అక్కడే ఉండి తను ప్రయివేటుగా కట్టిన యమ్మే చదువుకుంటూ ఉంటుంది. ఫ్రిజ్జు వాటరు కోసమని – పలుకరించడం కోసమని ఆ మధ్యాహ్న సమయాల్లో సుమతి సదాశివం ఆఫీసుకు వస్తూ ఉంటుంది.

రావద్దని చాలా సార్లు హెచ్చరించాడు కూడ ఆమెను సదాశివం.

కాని ఆమె లెక్క పెట్టదు.

దానికి తోడు ఆ ఆఫీసులో అందరూ ఆమెతో బాగా మాట్లాడతారు. ఎగతాళిగా మాట్లాడ్డం – జోకులు వెయ్యడం చేస్తూ ఉంటారు. ఆమె కూడా స్పోర్టివ్‌గా తీసుకుని సరియైన సమాధానాలు చెబుతూ ఉంటుంది. ఏ వయసు వారితోనైనా యిట్టే కల్సిపోతుంది.

ఏతా వాతా ఆమె ఆ ఆఫీసుకు అయిదేళ్లుగా పరిచయం! ఆనందరావు కంటే ఆమె ఒక నెలరోజులు పరిచయమే!


తరచు ఆమె వచ్చి ఆనందరావు సీటు ముందు కూర్చోవడం సదాశివం గమనించాడు – కాని అతను ఎన్నిసార్లు ఇండైరెక్టుగా ఆనందరావును హెచ్చరించినా అది అతని తలకెక్కలేదు.

ఆనందరావు సీటు కొంచెం లైటు సీటే – మధ్యాహ్నం తర్వాత పెద్దగా పని ఉండదు. ఊరు వాతావరణం కొత్త ! అతనికీ తోచదు – బిడియస్తుడు.

సీనియర్లతో కలవాలంటే కొంత అహం – కొన్ని అపోహలు ! దాంతో ముడుచుకుపోయి కూర్చున్న ఆనందరావును ఏ సంకోచం లేకుండా రోజూ పలకరించి అతనితో కబుర్లు చెప్పేది సుమతి! అప్పుడప్పుడు చాక్లెట్లు – బిస్కెట్లు కూడ తీసుకువచ్చి యిస్తూ ఉండేది. కొన్ని నవలలు – మ్యాగజైన్లు యివ్వడం కూడ చూసాడు సదాశివం.

ఒక్కోప్పుడు యింట్లో స్పెషల్‌గా చేశారని పిండివంటలు తెచ్చేది. తినమని బలవంతం చేసేది. మొహమాటం కొద్దీ తినేవాడు ఆనందరావు.

ఒకసారి సదాశివం వార్నింగు కూడ ఇచ్చాడు.



''చూడు ఆనందరావు! నీకులం వేరు – ఆమె కులం వేరు. నీవు అగ్రకులస్తుడివి! ఆమె నిమ్నకులస్తురాలు. అటువంటిది మడి ఆచారం లేకుండా ఆమె చేతి వంట తింటావేంటి? రేపు ఏవన్నా తంటాలు వస్తాయి జాగ్రత్త!''

ఆనందరావు దాన్ని లైటుగా తీసుకున్నాడు. సుమతిలాంటి అప్సరస ముందు అవేమీ గుర్తురావు.

''మనం హోటలుకు వెళ్ళి తింటూ వుంటాం! అక్కడ ఎవడు చేస్తున్నాడో చూస్తున్నామా? ఏదో పాపం అమాయకురాలు ! కంపెనీ కోసం వస్తుంది – దాన్ని అంత సీరియస్‌గా తీసుకుని అంటరాని దాన్నిగా చూడటం ఈ కాలానికి తగదు.'' అంటూ కొట్టివేసేవాడు ఆనందరావు.

''ఆమె అమాయకురాలని నువ్వంటే అన్నావు – ఈ ఆఫీసులో ఎవరూ అనరు. మన ఆఫీసులో కనీసం యాభైమంది పని చేస్తారు. వారిలో ఎవరిని అడిగినా ఆమె గురించి చెబుతారు!'' సదాశివం చెప్పాడు.

''భలేవారు సార్! ముంచేతి కంకణానికి అద్దమెందుకని – ఆమెనే అడుగుతాను – షి ఈజ్ వెరీ ప్లెయిన్! నాకు ఆమె మాటల్లో ఏమీ కపటత్వం కనపడటం లేదు.'' ఆనందరావు విశ్వాసం.

''ఆనందం ! ఒకటి ఆలోచించు – తన ఫ్యాన్సీ షాపేదో తను నడుపుకోకుండా – మన ఆఫీసు చుట్టూతా – నీ చుట్టూతా ఎందుకు తిరుగుతున్నదంటావ్! అందులో అందమైన ఆడపిల్ల అలా తిరగడం ఎందుకు?''

''ఎందుకు సార్!'' అమాయకంగా అడిగాడు ఆనందరావు.

''ఆలోచించు ! ఆమెకు పెళ్ళికాలేదు – వయసు ముదిరిపోతున్నది – చేసుకునేవాళ్ళు రారు – లేరు – ఏదో గాలం వేద్దామని

ప్రయత్నిస్తున్నది. ఆమె సంగతి తెలిసిన ఎవరూ ఆమె వలలో పడటం లేదు. అవసరానికి వాడుకుని వదిలేస్తున్నారు – అంతకు మించి రాసుకుని పూసుకుని తిరగడం లేదు. నాకు తెల్సి నువ్వే ఆమెకు ఎక్కువ చనువిస్తున్నావు!'' నిష్ఠూరంగా అన్నాడు సదాశివం.

''పోన్లేండి సార్! పెళ్ళికాని పిల్ల – ఎంతైనా అందగత్తె! నన్నేం చెయ్యగలదు? ఆకొచ్చి ముల్లుమీద పడ్డా ముల్లొచ్చి ఆకుమీద పడ్డా ఆకుకే నష్టం!'' కొట్టివేశాడు ఆనందరావు నవ్వుతూ.

''ఏదైనా నీ వ్యవహారం నాకే నచ్చడం లేదు. ఆమెతో ఎక్కువగా తిరగద్దు – మాట్లాడద్దు – నీమూలంగా మన ఆఫీసుకు చెడ్డ పేరు వస్తుంది.'' హెచ్చరించాడు సదాశివం.

ఎందుకో అందమైన అమ్మాయి అంటే అందరికీ అలుసే అనుకున్నాడు ఆనందరావు. తనతో బాగా మాట్లాడుతుందని వీళ్ళందరికి కుళ్ళు అనుకున్నాడు. తను మన్మథుడు – యంగ్ డైనమిక్ – యిరవై ఒక్క సంవత్సరాలలోనే ఉద్యోగంలో చేరిపోయాడు – ఆమె ఆనందంగా తనపట్ల ఆకర్షితురాలు కావడంలో తప్పేం లేదు అనుకున్నాడు ఆనందరావు.

''చూడు! సుమతి నీకంటే పదేళ్ళు పెద్దది! నీ కులంది కాదు – నీ కంటే ఎంతో తక్కువ కులంది! చాలా బీదరాలు – నీ భవిష్యత్తు దృష్ట్యా నువ్వు ఆమెతో మాట్లాడ్డం బాగోదు–'' అంటూ సదాశివం యింకో వార్నింగు యిచ్చాడు.

''స్నేహానికి కులంతో పనేంటి సార్! వయసంటారా! స్నేహానికి వయసుతో సంబంధం లేదు. మనిషికి మనిషికి మధ్య కావలసింది ఆత్మీయత – అనురాగం గాని – కులాలు, మతాలు, వయసులు, డబ్బులు కావండి!'' అని చిన్న లెక్చరిచ్చాడు ఆనందరావు లోని అభ్యుదయవాది.

దాంతో సదాశివంకు ఒళ్ళు మండి పోయి ఆమె గురించి మాట్లాడ్డం మానేశాడు. కాని ఓ మాట అన్నాడు ''ఆనందరావ్! గుడ్డొచ్చి పిల్ల నెక్కిరించిందట వెనకటికి! నువ్వు నాకు నీతులు చెప్పేంతగా ఎదిగి పోయావు, నీ కర్మ – రేప్పొద్దున ఏదన్నా జరిగితే అందుకు మేము బాధ్యులం కాము.''

ఆనందరావు దాన్ని ఆనందంగా స్వీకరించాడు. పెద్దాయన నస తగ్గిందని సంతోషించాడు ఆ టాపిక్ వదిలేసి నందుకు.

ఇంకొంచెం సంతోషంగా – ఫ్రీగా ఆమెతో ఉండసాగాడు.

సదాశివంకు కొందరు వార్తలు చేరవేస్తున్నారు.

ఆదివారాలు సుమతి – ఆనందరావులు కల్సి తిరుగుతున్నారని – కొన్ని సినిమా థియేటర్లలో కనిపించారని ఆఫీసు గూఢచారులు సదాశివం దృష్టికి తెచ్చారు. సుమతి లైఫ్ స్టైయిల్ మారిందని – ఖరీదైన బట్టలు కడుతున్నదని కూడ చెవులు కొరికారు మరికొందరు.

ఆనందరావు పూర్తిగా పాడైపోయాడని గ్రహించాడు.

తనలో తాను బాధపడసాగాడు. రెండు నెలల తర్వాత తిరిగి ఆమె ప్రస్తావన రావడం ఇప్పుడే!

సుమతిపైన అంత అద్భుతమైన అభిప్రాయం ఆనందరావు ప్రకటించగానే ఉండబట్టలేక పోయాడు.

''చూడు ఆనందం ! మన ఆఫీసులో ఓ పది మంది పేర్లు యిస్తాను – వాళ్ళను కల్సి సుమతి గురించి వాళ్ళ భిప్రాయం అడుగు. నా ముందు అడగక్కరలేదు – నువ్వు పర్సనల్‌గా కల్సి అడుగు – వాళ్ళు చెప్పింది విన్న తర్వాత కూడా ఆమె దేవత అనుకున్నావంటే అది నీ ఖర్మ'' అంటూ కొన్ని పేర్లు చెప్పాడు. వాళ్ళు ఆమెను వాడుకుని వదిలేశారని అతని నమ్మకం.

''సార్ ! స్నేహానికి గాని – ప్రేమకు గాని కావల్సింది నమ్మకం సార్! రికమెండేషన్లు కాదు. కొందరు రంగుటద్దాలు పెట్టుకుని లోకాన్ని చూస్తారు. వాళ్ళకు లోకమంతా అదే రంగులో కనిపిస్తుంది. సుమతి చాలా గొప్పది. ఈ కాలం పుట్టాల్సింది కాదు. అంత తెలివైన అమ్మాయిని నేనింత వరకు చూడలేదు. చూసినా స్నేహం చెయ్యలేదు.'' ఆనందరావు తన్మయత్వంతో అన్నాడు. అతని కంటికి సుమతి ఓ అద్భుతం!

''నన్నడిగితే నువ్వు వెంటనే ట్రాన్సఫరు చేయించుకు పోవడం మంచిది!'' సదాశివం తన అభిప్రాయం చెప్పాడు కోపంగా.

ఒక రోజు సుమతి తన దగ్గరున్న చైనా సెల్‌లో వీడియో పాటలు అందరికీ చూపింది ఆఫీసులో, సీతాకోక చిలుకలా సీటు సీటుకు ఎగురుకుంటూ పోయి.

''ఇంత ఖరీదైంది నీ కెక్కడ నుండి వచ్చింది?'' సదాశివం అడిగాడు.

''నా బాయ్‌ఫ్రండ్ గిఫ్టుగా యిచ్చాడు నా పుట్టిన రోజుకు!'' గర్వంగా చెప్పింది సుమతి.

''ఎవరబ్బా అంత గొప్ప దానకర్ణుడు?'' వ్యంగ్యంగా అడిగాడు.

''చెప్పను – కాని మీ అందరికీ తెల్సు సస్పెన్సు!'' అరనవ్వు నవ్వింది.

సుమతి ఈ మధ్య కొత్త కొత్త డ్రస్సులలో – కొత్త కొత్త అలంకరణలతో మరింత అందంగా కనిపిస్తున్నది. సీతాకోక చిలుకలా నవ్వుతూ ఆ ఆఫీసులో తిరుగుతున్నది. నీతులు చెప్పే వాళ్ళు సైతం ఒక్కసారన్న ఆమెను పలకరించకుండా ఉండలేరు ఓరకంటితో చూడకుండా ఉండలేరు.

ఆమెది మగాళ్ళను కాల్చుకుతినేసే అందం! దానికి తోడు చక్కటి ఉచ్చారణ! నదురు బెదురు లేకుండా చక్కటి ఇంగ్లీషులో కూడా మాట్లాడుతుంది. చిన్నా పెద్దా – హోదా లేకుండా అందరితో ఫ్రీగా మూవ్ అవుతూ జోకులు కూడ కట్ చేస్తుంది.

లేటెస్టు సిన్మా వార్తలు – క్రికెట్ రోజుల్లో లేటెస్టు స్కోర్లు చెబుతూ ఉంటుంది. న్యూసుపేపరు ఆమూలాగ్రం చదువుతుంది మరి.

కాలం యిలా ఉండగా రెండు రోజులుగా ఆనందరావు ఆఫీసుకు డుమ్మా కొట్టాడు. ఎప్పుడు చేసినా సెల్లు స్విఛాఫ్ అని వస్తున్నది. ఎవరితోనో లీవు లెటరు మటుకు పంపాడు ఫీవరు, సెలవు కావాలని.

సదాశివంకు ఆనందరావుకు వుండే ఇల్లు తెల్సు. ఎందుకంటే ఆ వూళ్ళో రూములు దొరకడం కష్టం. అతనొచ్చిన కొత్తల్లో ఆఫీసు స్టాఫ్ ఆ బాధ్యత భుజాన వేస్కుని ఊరంతా చెడతిరిగారు. చివరికి సదాశివం తనకు తెల్సిన వాళ్ళ యింటిలో మేడపైన ఓ పోర్షన్ నచ్చ చెప్పి యిప్పించాడు. బ్రహ్మచారీ శతమర్కటః ! అని ఆ ఇంటి ఓనరు ముందు యివ్వడానికి నిరాకరించినా – యితను ఒప్పించి యిప్పించాడు. కుర్రాడు ఆఫీసరు, బుద్ధిమంతుడు – ఉజ్వల భవిష్యత్తు ఉన్నవాడని చెప్పి అతని క్యారెక్టర్ అండ్ కాండక్టుకు తనది పూచీ అని చెప్పి యిప్పించాడు.

అందుకే అతని జ్వరం ఏ మాత్రంలో ఉందో పరామర్శిద్దామని ఆఫీసు అయింతర్వాత సదాశివం బయలుదేరాడు.

కష్టపడి రెండు అంతస్తులు ఎక్కి పైకి వచ్చాడు. రూము తలుపు లోపలికి వేసి ఉంది. చిన్నగా తట్టినా రెస్పాన్సు రాలేదు. దాంతో కొంచెం తిరిగి సైడు బాల్కానీలోనికి వచ్చాడు – కొంచెం ముందుకు వస్తే ఓ కిటికీ రెక్క ఓరగా తెరిచి ఉంది. అస్సలు ఈ మనిషి మేల్కొని ఉన్నాడా – స్పృహ తప్పి పడి ఉన్నాడో చూద్దామని తొంగి చూశాడు. అద్భుతమైన దృశ్యం – ఇంకోళ్ళయితే తమ జన్మ ధన్యమైపోయిందనుకునేవాళ్ళు – కాని వయసుపైబడ్డ సదాశివం అలా అనుకోలేదు.

బెడ్‌రూములో పైచొక్కాలేకుండా ఆనందరావు కూర్చుని ఉన్నాడు. అందులో విశేషం లేదు – కాని అతని ఒడిలో సుమతి. ఆమె ప్యాంటు చొక్కా వేసుకుని ఉంది. పై షర్టు స్థాన భ్రంశమై పోయింది. లోపలి బ్రా కనిపిస్తున్నది. బ్రాలోంచి ఆమె ఘన వక్షస్థల సంపద చూపరులను ఊరిస్తున్నది.

అతని ఒళ్ళో కూర్చుని అతని మెడ చుట్టూతా ఒక చెయ్యి వేసి – యింకో చేత్తో ద్రాక్షను అతని నోటికి అందిస్తున్నది.


ఇద్దరూ ఈ లోకంలో లేరు. ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ ఒకరి కళ్ళల్లోకి ఒకళ్ళు చూసుకుంటున్నారు. ప్రేమపక్షులు!

జగతిలో వాళ్ళిద్దరే ఉన్నట్లు తన్మయత్వంలో ఉన్నారు.

''ఆనందరావు!'' గట్టిగా కేక పెట్టాడు మెయిన్ డోర్ దగ్గరకు వచ్చి కొడుతూ.

రెస్పాన్సు లేదు – ఓ అయిదు నిమిషాలు తంటాలు పడ్డ తర్వాత తలుపు తెరుచుకుని ఆనందరావు వచ్చాడు. అతని కళ్ళు ఎర్రగా ఉన్నాయి.

''ఓ మీరా!'' ఆశ్చర్యంగా –



విసుగ్గా అన్నాడు.

"ఏం రాకూడని సమయంలో వచ్చానా? నీ జ్వరం ఏ స్థాయిలో ఉందో చూద్దామని వచ్చాను – ఏం ఆఫీసుకు రావడం లేదు –" కోపంగా అడిగాడు.

"పంపానుగా సెలవు చీటి!" నిర్లక్ష్యంగా అన్నాడు ఆనందరావు.

"చూడు – యిలా చీటికి మాటికి సెలవులు పెడితే ప్రొబేషను పెరుగుతుంది – ఇంతకీ లోపల ఏం చేస్తున్నావు! ఎంత పిల్చినా పలకవు?"

"పడుకొని ఉన్నా – " తలొంచుకుని బొంకాడు.

"ఎవరివీ చెప్పులు?" డిటెక్టివ్ లాగా ఆ హాల్లో మూలగా వున్న లేడీసు చెప్పులు చూపిస్తూ అడిగాడు.

"ఏవీ!" అంటూ గుటకలు మింగాడు ఆనందరావు.

ఇంతలో సుమతి బయటకొచ్చింది "ఓ ! సదాశివం గారా? నమస్కారం!"

"సుమతి! నువ్వేం చేస్తున్నావిక్కడ? అస్సలు నువ్వు ఇతని యింటికెందు కొచ్చావు!" మొహంలో అసహ్యం కోపం చూపిస్తూ అడిగాడు.

"పాపం మీ ఆనందరావుకు జ్వరంట – అందుకని!" వంకరగా నవ్వింది.

"జ్వరమొస్తే డాక్టరు దగ్గరకు పోవాలి – నీతో ఏం పని!"

"డాక్టరు మందులిస్తాడు – అంతకు మించి ఏం చేస్తాడు? కాస్త చారన్నం కావలన్నా తోడుండాలిగా – మా యింటి నుండి క్యారేజి తెచ్చాను." సుమతి నదురు బెదురు లేకుండా చెప్పింది.

ఆమె వేసుకున్న జీన్సు ప్యాంటు మీది తెల్లచొక్కా కొంచెం నలిగి ఉంది. చొక్కాకు బటన్సు పూర్తిగా పెట్టుకోలేదు – లోపల వున్న అందాలు బయటకు పొడుచుకొస్తున్నాయి. జుత్తు చెదిరి మొహం మీద పడుతున్నది.

"అది కాదోయ్, నీకేవన్నా కావాలంటే నాకు కబురు చేస్తే మన ఆఫీసు కుర్రాళ్ళను పంపేవాడిని – ఇలా ఈ అమ్మాయి రావడం చూస్తే యింటి ఓనరను ఏమనుకుంటాడు?" గదమాయించాడు సదాశివం.

"ఆయన ఏమనుకోడు – మీరే అనుకుంటున్నట్టున్నారు!" సుమతి.

ఆ జవాబుతో అరికాలి మంట నెత్తికెక్కింది సదాశివంకు.

"అస్సలు నువ్వు ఏం మందు వాడుతున్నావు?" అంటూ ఆమె ప్రక్కనుంచి నేరుగా బెడ్‌రూములోకి చొచ్చుకుపోయాడు.

ఆ రూములో మందులు కనపడలేదు – పక్క బాగా నలిగి పోయి ఉంది. సెంటు పరిమళాలు – అరటి తొక్కలు – యాపిల్ ముక్కలు, ద్రాక్షపళ్ళు – కూల్ డ్రింక్ బాటిల్సు కనిపించాయి. అక్కడేం జరిగిందో అర్థం అయింది. బయటికొచ్చి అడిగాడు. "ఎప్పుడొచ్చావేంటి?"

"సారీ! మా పర్సనల్ విషయాల్లో మీ జోక్యం అనవసరం. ఆఫీసులో మీరు నాకు బాసు కావచ్చు – ఇంట్లో కాదు – సుమతి నా బెస్టు ఫ్రెండు – ఆమె ఎప్పుడన్నా వస్తుంది – ఎప్పుడన్నా వెళ్తుంది!" ఆనందరావు చెప్పాడు మొహం గంటు పెట్టుకుని.

"చూడు ఆనందం ! మనం ఒక సొసైటీలో బ్రతుకుతున్నాం. కొన్ని పద్ధతులుంటాయి. చూసేవాళ్ళకు అసహ్యం కలుగ కూడదు. పెళ్లికావల్సిన వాడివి! నీపైన ముద్ర పడితే ఎవరూ పిల్లనివ్వరు!" సదాశివం చెప్పాడు.

"చూడండి సదాశివం గారు – ఇతడి పెళ్ళి గురించి మీరెందుకు దిగులు పడతారు – ముందు మీ పెద్దమ్మాయికి పెళ్ళి చెయ్యండి – ఆపైన యింకా యిద్దరు క్యూలో ఉన్నారు." చెప్పింది సుమతి.

"నువ్వేంటి ఆరిందాలా మాట్లాడుతున్నావు – నువ్వు పెళ్ళీ పెటాకులు లేకుండా ఇలా మొగ స్నేహాలు చేస్తూ ఉంటే నిన్నెవరు పెళ్ళి చేసుకుంటారు? అస్సలు మీ ప్యారెంట్సు ఏం చేస్తున్నారు?" కోపంగా అడిగాడు సుమతిని.

"థ్యాంక్సు – మీకున్న బాధ మావాళ్ళకుంటే నాకెప్పుడో పెళ్ళయి – ముగ్గురు పిల్లల తల్లినయ్యేదాన్ని!" ఒళ్ళు విరుచుకుంటూ చెప్పింది.

"ఆనందం – బయలుదేరు డాక్టరుకు చూపిస్తాను –" చెప్పాడు సదాశివం.

"అక్కరలేదు – తగ్గిపోయింది.. మీరెళ్ళండి–" మొహమాటంతో అన్నాడు "రేపు ఆఫీసుకు వస్తున్నాను–"

"సుమతీ! చీకటి పడింది – నువ్వు కూడ బయట కురా – అతన్ని పడుకోని."

"ఆనందం – నన్ను పెళ్లిచేసుకో –" అంటూ అతని ఒడిలో గారాలు పోతూ అడిగింది సుమతి ఓరోజు. "పెళ్ళి అంత అవసరమా డియర్?" అంటూ కిస్సు చేశాడు ఆనందం. కిలకిల నవ్వింది సుమతి. ఆమె ఎర్రటి పెదాలు కవ్విస్తున్నాయి. ఆనందరావు ఆ నవ్వుకు గిలగిల కొట్టుకుని ఆమెను కౌగలించుకున్నాడు. ఒంట్లో వేడి తగ్గింతర్వాత సుమతీ మళ్లీ అడిగింది.

"అదే సార్ నేను చేస్తున్న పని – తల పగిలిపోతున్నది – నిద్ర పట్టడం లేదంటే మాత్ర యిచ్చి పోదామని వచ్చాను –" చెప్పింది సుమతి ఓరకంట చూస్తూ ఆనందాన్ని.

"చూడు సుమతి! ఇంక నువ్వు యిక్కడికి రావద్దు – ఓనరు నాకు తెల్సు – నాపూచీపైన ఈ పోర్షను యిచ్చాడు. సంసారాల ఇళ్ళు – వాళ్ళు వీళ్ళు నానా మాటలు అనుకోవడం నాకిష్టం ఉండదు." సదాశివం చెప్పాడు.

"నాకేం పట్టింది సార్! మీ స్టాఫుకు ఏమైంది అని గమనించాల్సిన బాధ్యత మీకెవరికీ లేదా – రెండు రోజులుగా జ్వరంతో అల్లాడి పోయాడు – నేను సాయం చెయ్యకపోతే తగ్గేదా ! అందరూ నీతులు చెప్పేవాళ్ళే – కాని ఏమీ సాయం చెయ్యరు. మీ అమ్మాయిని పంపించి సేవలు చేయించే వాళ్ళా!" సుమతి సూటిగా అడిగింది.

"అతను అడిగితేగా? ఆమాత్రం క్యారేజీ పంపించడం – మాత్రలు పంపించడం ఎవరైనా చేస్తారు" సదాశివం కోపంగా చెప్పాడు.

"ఒకే సార్! ఆర్గ్యుమెంట్లు వద్దు – గుడ్‌నైట్ సార్ – గుడ్‌నైట్ సుమతి రేపు ఉదయం కలుద్దాం!" ఇద్దర్నీ పొమ్మన్నట్లు చెప్పాడు ఆనందరావు అసహనంగా.

మరునాడు ఆఫీసుకు వచ్చినప్పుడు ఆనందరావుకు బాగా క్లాసు తీసుకుని పై అధికారితో కూడ చెప్పించాడు. కొందరి పేర్లు రాసిచ్చాడు "వీరిని ఈమె గురించి ఎంక్వయిరీ చెయ్యి – నీకే తెలుస్తుంది."

ఆనందరావు అయిష్టంగానే తలూపి బయటకొచ్చాడు. రోజులు దొర్లుతున్నాయి.

సదాశివంకు తెల్సింది – ఆనందరావు తనిచ్చిన పేర్లల్లో కొందరిని విచారించినట్లు – ఏది ఏమైనా ఈ మధ్య ఆఫీసులో సుమతి అతని ఎదురుగా కన్పించడం లేదు రాసుకుని – పూసుకుని తిరగడం లేదు.

'హమ్మయ్య! ఆనందరావు ఒడ్డునపడ్డాడు లే' అని ఊపిరి పీల్చుకున్నాడు.

ఓ పది రోజుల తర్వాత ఆనందరావు ఆఫీసుకు రాలేదు. అనుమానం వచ్చి బాయ్‌ని పంపించాడు. "అర్జెంటు ఫైళ్ళున్నాయి – రావాలని" అతనొచ్చి ఇంట్లో లేడని చెప్పాడు. సెల్లు కొట్టినా ప్రయోజనం లేదు.

అనుమానమొచ్చి ఎదురుగా వున్న ఫ్యాన్సీ షాపు యజమానిని విచారించాడు – "సుమతి రావడం లేదా?" అని.

"సుమతికి ఈ మధ్య ఆరోగ్యం బాగో లేదు సార్ – హాస్పిటల్లో అడ్మిట్ అయిందిట!" అంటూ ఆ షాపు ఓనరైన జాకూబ్ చెప్పాడు.

దాంతో సదాశివం ఆ హాస్పిటల్‌కు వచ్చాడు.

ఒక స్పెషల్ రూములో సుమతి బెడ్డుమీద పడుకుని ఉంది – కాళ్ళ దగ్గర దీనంగా కూర్చుని ఉన్నాడు ఆనందరావు సుమతికి సెలైను పెట్టి ఉంది.

ఆనందరావు కంగారుగా లేచి నిల్చున్నాడు సదాశివంను చూడగానే!

"రండి సార్! నాకు కాళ్ళు చేతులు ఆడ్డం లేదు –" చెప్పాడు.

"అసలేం జరిగింది?"

అలికిడికి సుమతి కళ్ళు తెరిచి చూసింది – ఓ అర నవ్వు నవ్వింది ఆ అమ్మాయి. ఆమె కళ్ళల్లో ఓ వెలుతురు – ఓకసి కనిపించింది.

"కాస్త ఉంటే చచ్చిపోయేది –" అంటూ ఆనందరావు చెప్పాడు – దాని సారాంశం ఏమిటంటే–

"ఆనందం – నన్ను పెళ్లిచేసుకో –" అంటూ అతని ఒడిలో గారాలు పోతూ అడిగింది సుమతి ఓరోజు.

"పెళ్ళి అంత అవసరమా డియర్?" అంటూ కిస్సు చేశాడు ఆనందం.

కిలకిల నవ్వింది సుమతి. ఆమె ఎర్రటి పెదాలు కవ్విస్తున్నాయి.

ఆనందరావు ఆ నవ్వుకు గిలగిల కొట్టుకుని ఆమెను కౌగలించుకున్నాడు. ఒంట్లో వేడి తగ్గింతర్వాత సుమతీ మళ్లీ అడిగింది.

"ఆనందం ! అర్జెంటుగా నా మెళ్లో తాళి కడితే ఈ సుఖం నీకెప్పుడు కావాలంటే అప్పుడు దొరుకుతుందిగా – నాన్‌స్టాప్‌గా ఎంజాయ్ చెయ్యవచ్చు. ఇప్పుడు మీ ఆఫీసులో ఏ గుంటనక్కలు మనల్ని చూసి ఏడుస్తారో అర్థం కాదు" అతని తలను తన వక్షస్థలం మీద ఆనించుకుంటూ చెప్పింది సుమతి.

సుమతి పనులకు ఆనందరావు మతి ఎప్పుడో గతి తప్పి పోయింది.

"ఏం పెళ్లి చేసుకోకుండా యిలా ఎంజాయ్ చెయ్య లేమా?" అంటూ అడిగాడు ఆమె మెళ్ళోని గోల్డు లాకెట్టుతో ఆడుకుంటూ. అది ఆమె బర్తుడేకు గిఫ్టుగా యిచ్చాడు. డబ్బులు చాలకపోతే యింటినుంచి తెప్పించుకుని మరీ చేయించాడు ఆనందరావు. అతను కొంచెం ఉన్నవాడే మరి.

"ఛీ పోడు ! పెళ్లికాకుండా యిలా కలవచ్చా – తప్పు కదూ !" అతని చెంపమీద సున్నితంగా కొడుతూ చెప్పింది సుమతి.

సుమతి అతనిమీద బోర్లా పడుకుని అతని బుగ్గల్ని సాగతీస్తున్నది.

"చాలాసార్లు కలిశాం గదా! అప్పుడు అనిపించ లేదా?"

"కాదు నమ్మకం నీమీద –" సుమతి సిగ్గుప డుతూ చెప్పింది.

"మరి యిప్పుడు?" అర్థం గాక అడిగాడు.

"నేను నెల తప్పాను – నువ్వు తండ్రివి కాబోతు న్నావు–" సిగ్గుపడుతూ చెప్పింది.

పక్కలో బాంబు పడ్డట్టు అదిరిపడి ఆమెను తోసేసి పైకి లేచి కూర్చున్నాడు– "ఈజిట్!" ఆశ్చ ర్యంగా అడిగాడు.

"ఇందులో ఆశ్చర్యం ఏముంది! అబ్బాయి అమ్మాయి కలిస్తే యింకేమొస్తుంది?" చాలా మామూ లుగా అడిగింది. "కడుపు కాక?"

"సుమతీ! వెంటనే అబార్షన్ చేయించుకో! దాని కయ్యే ఖర్చు నేభరిస్తాను." కంగారుగా అన్నాడు.

"నో! నో! భ్రూణహత్య! నేను చేయను." సుమతి అడ్డంగా తల ఊపింది.

"అరే ! మరి ఏం చేస్తావు. పెళ్ళి కాకుండా పిల్లల్ని కంటావా?"

"అందుకే వెంటనే నా మెళ్ళో తాళి కట్టు, రిజిష్టరు మ్యారేజీ అయినా ఫర్వాలేదు–" సుమతి వయనంగా చెప్పింది.

"కాని నీకులం వేరు – నా కులం వేరు – నిన్ను చేసుకోవడానికి మావాళ్ళు ఎవరూ ఒప్పుకోరు." చెప్పాడు తలదించుకుని.

"కడుపు చేసేముందు కులం గుర్తుకు రాలేదా?" సుమతి రోషంగా అడిగింది.

తలొంచుకున్నాడు ఆనందరావు.

"చూడు ఆనందం! ఈ కులాలు మనం పెట్టుకు న్నవి. ఇవన్నీ ట్రాష్ ! నువ్వు నాకు నచ్చావు – నేను నీకు నచ్చాను – చాలు పెళ్ళికి!"

"సుమతి ! నువ్వు నాకంటే పదేళ్ళు పెద్ద దానివి!" కంగారుగా అన్నాడు.

"నన్ను ఎంజాయ్ చేస్తున్నప్పుడు ఆ సంగతి తెలి యదా?" కోపంగా అంది.

"అది వేరు ! ఇది వేరు ! పెళ్ళి అంటే వయసు – కులం చూస్తారు!"

"చూడు ఆనందం ! ఎవరో నీకు ఏవో మాయమా టలు చెప్పినట్లున్నారు. నీ మనసు విరిచేసినట్లున్నారు – పెళ్ళి అనగానే ఎగిరి గంతేస్తావనుకున్నాను అటువం టిది యిలా వెనక్కి పోతున్నావంటే – కొంప దీసి ఆ గుంటనక్క సదాశివం నీకు వలవేశాడా? వాళ్ళమ్మా యిల్లో ఒకదాన్ని నీకు అంటగట్టాలనుకుంటున్నాడా ఏంటి?" అంటూ ఏడుస్తూ విరుచుకు పడింది సుమతి.

అలా మాటా మాటా పెరిగిపోయింది వారిద్దరి మధ్య.

చివరికి ఆనందరావు ఉండబట్టలేక అనేశాడు.

"పెద్ద పతిత్తులా మాట్లాడుతున్నావు – నా కంటే ముందు నువ్వు ఎంత మందితో స్నేహం చేశావో – గుర్తు చేసుకో! ఆఫీసులో అందరూ నీగురించి చెడ్డగా చెప్పేవాళ్ళే! కనీసం ఒక్కళ్ళన్నా నీగురించి మంచిగా చెబుతారేమో ఆలోచించు" అంటూ ఆనందరావు కొందరి పేర్లు చెప్పాడు. "నా కంతా తెల్సిపోయింది" అంటూ బెదిరించాడు.

సుమతి ఏడ్చుకుంటూ వెళ్ళిపోయింది.

ఓ రెండు రోజులకు వాళ్ళ తల్లిదండ్రులొచ్చి నానా యాగీ చేసారు. ఆనందరావు చలించలేదు. తనకు యింటి దగ్గర సంబంధాలు చూస్తున్నారని – పదిల క్షలు కట్నం యివ్వడానికి రెడీగా ఉన్నారని చెప్పాడు.

రెండు రోజుల క్రిందట – ఆదివారం నాడు సుమతి అతనింటికి వచ్చింది. నవ్వుతూ మాట్లాడింది – అంతా మర్చిపోయినట్లు అతన్ని వాటేసుకుంది – "ఆనందం – ఫైనల్‌గా చెప్పు – నన్ను పెళ్ళి చేసుకుం టావా – చేసుకోవా – నువ్వు లేంది నేను బ్రతుక లేను" అంటూ అతని మీద పడింది.

"సారీ ! పెళ్ళి అయితే నా దగ్గర ఎత్తకు – అప్పుడ ప్పుడు యిలా కలుద్దామంటే నేను రెడీ!" అన్నాడు ఆనందరావు.

అంతే ! సుమతి జేబులోంచి ఓ సీసా తీసి తాగే సింది. కాసేపటికి గిలగిల కాళ్ళు చేతులు కొట్టుకోసా గింది మంచంమీద పడిపోయి.

ఆనందరావు బిత్తరపోయి ఆసుపత్రిలో చేర్పించాడు.

మెడికో లీగలు కేసయింది. సుమతి అంతకు ముందే నా చావుకు కారణం ఆనందరావని ఉత్తరం యస్పీకి పోస్టుచేసి వచ్చింది – దాంతో పోలీసులు కూడా రంగప్రవేశం చేశారు.

అదీ కథ – "నన్నిప్పుడేం చెయ్యమంటారు?" అడిగాడు ఆనందరావు.

సదాశివం పోలీసు స్టేషనుకు పోయి తెల్సిన యస్సై ఉంటే విచారించాడు. అసలు ఏమి రాసిందని – ఆమె తల్లిదండ్రులు ఏమని ఫిర్యాదు చేశారని. ఎంత ఖర్చయినా సరే సుమతి మీద పగ తీర్చుకుం దామనుకున్నాడు.

"కేసు చాలా బలంగా ఉంది. పొరపాటున ఆమె ఛస్తే మీ వాడికి జైలు శిక్ష ఖాయం ! అందులో మీ అందరి పేర్లు కూడా ఉన్నాయి. మీ స్టాఫును కూడా అరెస్టు చేయాల్సి ఉంటుంది." అని బాంబు పేల్చాడు సదాశివం పైన. "పైగా ఆమెకు చట్టం వజ్రాయు ధంలా అడ్డుపడుతుంది. మీరెంత పొలిటికల్ ఇన్‌ఫ్లు యన్సు చేసినా బయటపడలేరు–" అని సలహా యిచ్చాడు యస్సై సదాశివంకు. "పైగా సెల్ వీడియో సాక్ష్యం కూడా ఉంది." ముక్తాయింపు చెప్పాడు.

సదాశివం కూడా ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు.

లాయర్లను – పోలీసు అధికారులను వరుస పెట్టి కలిశాడు.

పది రోజుల తర్వాత ఓ గుళ్ళో ఆనందరావు – సుమతిల వివాహం జరిగిపోయింది. ఆఫీసు స్టాఫంతా చచ్చినట్లు వచ్చారు.

పెళ్ళయింతర్వాత ఇద్దరూ అందరిని విందుకు ఆహ్వానించారు.

"థ్యాంక్సు సదాశివం గారు ! మీరు పూనుకోక పోతే నా పెళ్ళి యింత తొందరగా అయి ఉండేది కాదు." సుమతి నవ్వుతూ చెప్పింది.

"బాగుంది – అంతా మీరే చేసుకుని నన్నెందుకు మధ్యలో లాగుతారు."

"మీరు ఎదురు చెప్పకపోతే నాలో పట్టుదల పెరి గేది కాదు –" సుమతి.

అవాక్కయ్యాడు సదాశివం – కేసులోంచి బయట పడ్డాను చాల్లే తల్లి అనుకున్నాడు. ఆమె అరనవ్వు అత నికి మంటగా ఉంది.

"అమ్మాయే సన్నగా –" అంటూ పాట వినిపిస్తు న్నది, మైకులోంచి.

"మనవాడు అదృష్టవంతుడు – ఉద్యోగం పోకుండా – జైలుకు పోకుండా కాపాడుకున్నాడు –" కొందరు చెవులు కొరుక్కున్నారు.

❋


చిరునామా

కె.వి.ప్రసాద్, ప్రిన్సిపాల్

ఏజెంట్స్ ట్రైనింగ్ సెంటర్ ఎల్.ఐ.సి.,

కొత్తబస్టాండు దగ్గర, కర్నూలు.

సెల్ : 9963926610